

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శుక్రవారం 08, ఆగస్టు 2025 పేజీలు - 8


# అనుమతులు లేకుండా రోడ్లను తొవ్వవద్దు

### దమ్ము చక్రాలతో ట్రాక్టర్ రోడ్లపైకి రావద్దు

### ఇలాంటి చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుతున్నాయి :

### జిల్లా ఎస్పీ కె.నరసింహ

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః ప్రజల అవసరాలు, రవాణా నిమిత్తం ప్రభుత్వం ఎంతో ఖర్చుతో ఏర్పాటు చేసిన రోడ్లను కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా ఎక్కడపడితే అక్కడ అక్రమంగా తొవ్వుతూ వదిలేస్తున్నారు, ఎవరు కూడా అనుమతులు లేకుండా రోడ్లను ఎక్కడపడితే అక్కడ తొవ్వవద్దు, డ్యామేజ్ చేయవద్దని, ట్రాక్టర్ దమ్ము చక్రాలతో రోడ్లపై రావొద్దని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. రోడ్లను తవ్వి వదిలేయడం వల్ల వాహనదారులు గమనించక రోడ్డు ప్రమాదాల బారినపడుతున్నారని గుర్తు చేశారు. వ్యవసాయ పనులు ఇతర అవసరాల దృష్ట్యా ఎవరైనా రోడ్లను తవ్వితే సంబంధిత శాఖ వారికి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. కాంట్రాక్టర్లు ఎవరైనా రోడ్లను తొవ్వినట్లయితే అక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి, వెంటనే వాటిని మరమ్మత్తులు చేయాలని అన్నారు. దమ్ముచక్రాలతో ట్రాక్టర్లు రోడ్లపైకి వస్తే రోడ్లు ధ్వంసం అవుతాయని, ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రైతులు, ట్రాక్టర్ యజమానులు దీనిని గమనించాలని దమ్ము చక్రాలతో ట్రాక్టర్లను రోడ్లపై తొలవద్దని ఎస్పీ సూచించారు. ఎక్కడపడితే అక్కడ రోడ్లు తొవ్వి వదిలేయడం, దమ్ము చక్రాల ట్రాక్టర్ రోడ్డుపైకి రావడం ప్రమాదం అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ జిల్లా బ్యూరో**

ఈ సంవత్సరపు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా అధికారులను ఆదేశించారు. ఇందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిథి సందేశానికి ఆయా శాఖలు వారి ప్రగతికి సంబంధించిన నివేదికలను తక్షణమే ముఖ్య ప్రణాళిక అధికారికి అందజేయాలన్నారు. గురువారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్షించారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం వేడుకలలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని చెప్పారు. ఆగస్టు 15న ఉదయం 9 గంటలకు పోలీస్ పరేడ్ మైదానంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు మొదలవుతాయని, ఎప్పటిలాగే ముఖ్య అతిథి జాతీయ పతాకావిష్కరణ, వందన స్వీకరణ, సందేశం, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన, స్టాల్స్ తదితరాలు ఉంటాయని తెలిపారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆయా శాఖలు వారి అభివృద్ధిని తెలిపే విధంగా శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా జాతీయ సమైక్యత, దేశభక్తిని పెంపొందించే విధంగా పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే వివిధ శాఖల ద్వారా లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీకై ఏర్పాటు చేయాలని చెప్పారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యే అతిథులు, ప్రజలకు, విద్యార్థులకు అవసరమైన తాగునీరు, టెంట్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తదితర ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు నిర్వహించాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ వై.అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర

### - కలెక్టర్ హనుమంతరావు

### - జిల్లా యంత్రాంగంతో కలిసి గ్రామంలో పర్యటన




రాజపేట, మేజర్‌న్యూస్ : గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకే పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం దూది వెంకటాపురం గ్రామంలో పల్లె నిద్ర చేశారు. గురువారం ఉదయం అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లా యంత్రాంగంతో గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొని సమస్యలు పరిష్కరిస్తారని వారికి హామీ ఇచ్చారు.అనంతరం పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి పంపిణీ చేశారు. గ్రామస్తుల కోరిక మేరకు బస్సు సర్వీసును పునరుద్ధరించారు. గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం పాల్గొని మొక్కలు నాటారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి అసెంబ్లీలో పాల్గొన్నారు. విద్యార్థులు ఇంగ్లీషులో స్పీచ్ ఇవ్వడంతో కలెక్టర్ వారిని అభినందించి, విద్యార్థులకు ఇంగ్లీషులో విద్యార్థులకు మంచి నైపుణ్య శిక్షణ ఇస్తున్నందుకు ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మంచి నైపుణ్యంతో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని, తల్లిదండ్రులు ఆలోచించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి చిన్నారులకు బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈత చెట్ల ప్లాంటేషన్ స్థానిక గౌడ కులస్తులతో కలిసి ఈత మొక్కలు నాటారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కరరావు, జెడ్పి సీఈవో శోభారాణి, డీఆర్డిఓ నాగిరెడ్డి, డిఎంహెచ్‌వో మనోహర్, జిల్లా వ్యవసాయ అధికారి నీలిమ, మత్స్య శాఖ ఏడి రాజారాం, ఫారెస్ట్ అధికారి పద్మజ, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ విష్ణుమూర్తి, డిపిఓ సునంద, అధికారులు పాల్గొన్నారు.

### రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల

# పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

**నల్గొండ జిల్లా బ్యూరో**



భూ భారతి అమలులో భాగంగా రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ఆదేశించారు. గురువారం అయన నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో నల్గొండ డివిజన్లోని తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. నల్గొండ ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు, డీటీలు, ఆర్ఐలు, సీనియర్ అసిస్టెంట్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# గ్రీన్ గ్రోవ్ విద్యార్థులకు చేనేత పరిశ్రమ పై అవగాహన సదస్సు



సంస్థాన్‌నారాయణపురం, మేజర్‌న్యూస్ : భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం చేనేత పరిశ్రమ అని గ్రీన్ గ్రోవ్ పాఠశాల చైర్మన్ బండివీణ అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సంస్థాన్ నారాయణ పురం మండల కేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాల విద్యార్థులకు చేనేత పరిశ్రమపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు చేనేత కార్మికుల నైపుణ్యం గురించి విద్యార్థులకు వివరించారు. చేనేత రంగం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో చాలా మందికి ఉపాధి కల్పిసుంది అని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ నిజమైన భారతీయ సంస్కృతికి నిదర్శనం చేనేత వస్త్రాలు అని చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ మురళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుర్రంపోడ్ ఏపీయం యాదయ్య ఆత్మీయ వీడ్కోలు సమావేశం




గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం ఏపియం యాదయ్య బదిలీపై చౌటుప్పల్ మండలానికి బదిలీ కావడం జరిగింది. ఆయన స్థానంలో గుర్రంపోడ్ ఏపీయంగా యేసయ్య విధుల్లో చేరడం జరిగింది. బదిలీపై వెళ్తున్న యాదయ్యకి ఆఫీస్ సిబ్బంది ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీయం యేసయ్య, సీసీలు టి.శేఖర్, బి.రాజేశ్వరి, ఎంఎస్‌ఏ సిహెచ్. పద్మ ఎంఎస్‌సిఓ జి.సంధ్యరాణి, శ్రీనిధి మేనేజర్ సైదులు, విఏఓలు ఎస్.సైదమ్మ, లక్ష్మి, యాదయ్య, అశోక్, విష్ణు, అటెండర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ కమిటీలు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వ ర్యంలో మర్రిగూడ, తిరుగండ్లపల్లి, సరంపేట వికలాంగులు చైత పెన్షన్ దారుల కమిటీలు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహిం చారు. మర్రిగూడ గ్రామ శాఖ అధ్యక్షుడు మునుకుంట్ల రమేష్, తిరగండ్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కాగు చెన్నయ్య, సరంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు మాడుగుల దశరథ కమిటీ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మండల వికలాం గుల అధ్యక్షులు మేతరి రాములు, ప్రధాన కార్యదర్శి బొంత దశరథ, ఉపాధ్యక్షులు పొన్నం ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా తిరుమలేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టం దేశంలోనే గొప్ప చట్టం



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం దేశంలోనే గొప్ప చట్టమని భూమి,రెవిన్యూ చట్టాల న్యాయ నిపుణులు భూమి సునీల్ అన్నారు.గురువారం లీగల్ ఎంపవర్‌మెంట్ అండ్ అసిస్టెంట్ ఫర్ ఫార్మర్స్ (లిఫ్స్)ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాగు న్యాయ యాత్రలో భాగంగా మండల తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ భారతి, రెవిన్యూ,వ్యవసాయం, విత్తన చట్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. విత్తనాలకు సంబంధించి 50 చట్టాలు ఉన్నాయని 25 చట్టాలు రాష్ట్ర పరిధిలో, మరో 25 చట్టాలు కేంద్ర పరిధిలో ఉన్నాయని వెల్లడించారు.విత్తన చట్టాలు మొత్తం 174 ఉన్నాయని, నకిలీ విత్తనాల వలన నష్టపోయిన రైతులు నష్టపరిహారం పొందాలంటే విత్తనాలు కొన్న రశీదు, సంబంధిత వివరాలు ఉండాలన్నారు. విత్తనాలు అమ్మాలంటే సీడ్‌లైసన్స్ ఉండాలని,లైసన్స్ కలిగిన షాపుల్లోనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలి సూచించారు. భూమికి సంబంధించిన అన్ని సమస్యలు కోర్టుకు వెళ్లకుండానే రెవిన్యూ అధికారుల పరిధిలోనే పరిష్కారమవుతాయి అన్నారు. రైతులు భూ చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. అంతకముందు రైతులు భూమికి సంబంధించి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. భూదాన రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయం చేయాలని కోరారు. పురుగుల మందులు విపరీతంగా వాడటం వలన మట్టి విషతుల్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాలు వాడకుండా లోకల్ సీడ్స్ వాడాలన్నారు. తెలంగాణ విత్తనాలు మేలు రకంగా ఉంటాయని వాటినే వాడాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురిగి సైదులు, ఏడిఏ ర వి, మండల వ్యవసాయ అధికారి జావేద్, రైతులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీలో అవకతకలకు పాల్పడిన ఆర్.ఐ పంచాయతీ కార్యదర్శి సస్పెండ్

మోత్కూర్, మేజర్‌న్యూస్ : గత రాష్ట్ర ప్రభుత్వం పేద,మధ్య తరగతి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మీ పంపిణీలో అవకతవకలకు పాల్పడిన సంఘటనలో ఆర్.ఐ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి శోభన్ బాబును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మోత్కూర్ మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన ఓ వివాహిత మహిళ 2011లో వివాహం చేసుకోగా, 2025 సం..లో కళ్యాణ లక్ష్మీ లక్ష 16 వేల రూపాయలు చెక్కును ఇటీవల అందుకున్నారు. ఈ చెక్కు అందుకున్న తీరు పై ఇటీవల కొన్ని దినపత్రికలు ప్రచురించగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు తహశీల్దార్‌తో కమిటీ వేసి విచారించగా అవకతవకలు వాస్తవమేనని తేలడంతో ఆర్.ఐ.శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శోభన్ బాబులను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడటానికి యూటిఎఫ్

### – టిఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్

హుజూర్‌నగర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడానికి టిఎస్ యూటిఎఫ్ కృషి చేస్తుందని టిఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంవత్సరాల పాటు పెండింగ్‌లో ఉఎన్న ఉద్యోగ,



ఉపాధ్యాయ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పోరాట మార్గమే ఏజెండాగా పనిచేసే టిఎస్ యూటిఎఫ్ సంఘానికి సభ్యత్వాన్ని ఇచ్చి సంఘ బలోపేతానికి తోడ్పాటు ఇవ్వడం ఉపాధ్యాయ ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనమన్నారు. కార్యక్ర మంలో టిఎఫ్ యూటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు జెట్టి కమల, మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నపురెడ్డి రాజశేఖర్‌రెడ్డి, వడ్లానపు రామకృష్ణ, సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్, చిక్కుళ్ల గోవిందు, శ్రీనివాస్‌రెడ్డి, ఇందిరాల జ్యోతి, బానోతు శ్రీను, సైదులు, ప్రభాకర్‌రెడ్డి, అజయ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి పేదప్రజలకు వరం



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః అనారోగ్యాన భారిన పడి వైద్య ఖర్చుల నిమిత్తం అందించే సిఎం సహాయనిధి పథకం పేద ప్రజలకు వరంలాంటిదని కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు ఇంఛార్జి చింతకాయల రాము, పిఏసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్‌యాదవ్ అన్నారు. గురువారం మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటి పరిధిలో 6వ వార్డుకు చెందిన వేముల మౌనికకు మంజూరైన రూ.53 వేల విలువగల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును వారు అందచేశారు. కార్యక్రమంలో బైరు శ్రీనుగౌడ్, ఉపతల శ్రీనివాస్, భూపతి శ్రీను పాల్గొన్నారు.

# మహా మంచిమాట

కులం అడ్డుగోడలు – మతం నిలువు గోడలు మనిషి జీవితాన్ని ఛిద్రం చేస్తున్న సమాజం మనది. తమ కులానికి చెందని వారిని, తమ మతం కానివారిని ప్రేమించినందుకు, పెండ్లాడినందుకు సొంత బిడ్డల్ని సైతం నిర్ధాక్షిణ్యంగా నరికి చంపుతున్న దుస్థితి. ఈ నేపథ్యంలో బుధవారంనాడు సర్వోన్నత న్యాయస్థానం కుల, మతాంతర వివాహాలపై వెలువరించిన అభిప్రాయం అక్షరాలా అనుసరణీయం. ”కులాంతర, మతాంతర వివాహాలకు వ్యతిరేకం కాదు. అలాంటి వివాహాలవల్ల ’సమాజవాదం’ బలపడుతుంది. హిందూ-ముస్లిమ్ వివాహాలు కూడా ఆమోదయోగ్యమే. చట్టప్రకారం ఒకరినొకరు పెండ్లాడితే సమస్య ఏముంటుంది. కులాల అంతరాలు కూడా తొలగిపోతే మంచిదే. ఉన్నత కులాలు, నిమ్న కులాలుగా చెప్పుకుంటున్నవాళ్లు పెండ్లిండ్లు చేసుకుంటే మరింత మేలు” అని జస్టిస్ అరుణ్ మిశ్రా, జస్టిస్ ఎం.ఆర్.షాలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన హిందూ యువతిని ముస్లిం యువకుడు హిందూ మతంలోకి మారి పెండ్లి చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆమె తండ్రి హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆ ఇద్దరూ కలిసి జీవించవచ్చునని తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అమ్మాయి తండ్రి సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఈ కేసును విచారించేందుకు ధర్మాసనం అంగీకరించలేదు. ఈ కేసు విచారణ జరపబోమని స్పష్టం చేస్తూ ”ఆమె ప్రయోజనాలు కాపాడాలని తాము కోరుకుంటున్నామని, ఆ యువతిని బాగా చూసుకోవాలని, నమ్మకమైన భర్తగానేకాక గొప్ప ప్రేమికునిగా మసలుకోవాలని” కోర్టు అతనికి సూచించింది.

భారత రాజ్యాంగం, చట్టం ఏనాడూ కుల, మత వివక్షలను అంగీకరించలేదు. వ్యక్తులు ఏ మతం నుంచి ఏ మతంలోకైనా మారే స్వేచ్ఛను, అలాగే ఏ మతం, కులంవారినైనా వివాహమాడే అవకాశాన్ని కల్పించింది. ఇందుకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకునేవారిని శిక్షించేందుకు కఠిన చట్టాలు కూడా తయారు చేసింది. అయితే చట్టం కన్నా విశ్వాసం ముఖ్యమని భావించేవాళ్లు, రాజ్యాంగం కన్నా మనుధర్మం ఉత్తమమని నమ్మేవాళ్లూ మాత్రం చట్టాలను చట్టుబండలు చేసి మానవత్వాన్ని మంటగలువుతున్నారు. మత విశ్వాసం, కులహోదా చుట్టూ అల్లబడిన మాయ (మిత్)కు లోనై, ’స్థాయి’ (స్టేటస్)కు బందీలై తమ కులం కలుషితం కాకుండా, మతం మలినం కాకుండా కాపాడుకోవాలన్న ’అహం’తో ఆలోచనలు కమ్మేయగా తమవేలితో తమ కండ్లనే పొడుచుకుంటున్నారు.

మానవత్వం ఉన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు ఎవరైనా తాము అల్లారుముద్దుగా కనిపెంచుకున్న తమ రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు పచ్చగా పది కాలాల పాటు బతకాలనుకుంటారు. అందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే వివాహం విషయంలోకి వచ్చేసరికి తమ ఆచారాలను పాటించని తమ పిల్లల ఎడల హంతకులుగా మారిపోతారు. తమ పిల్లలను వివాహమాడే వ్యక్తులకు అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, వారి దాంపత్య జీవితం సాఫీగా, సుఖవంతంగా సాగిపోతుందన్న నమ్మకమున్నప్పటికీ కేవలం కులం, మతం కారణంగా వారి వివాహాన్ని అడ్డుకుంటారు, వారిని అంతమొందించే దుస్థితికైనా దిగజారుతారు. దిగజారుతున్నారు కూడా. మన దగ్గర ప్రణరు ఉదంతం నుంచి, కేరళకు చెందిన హరియా ఇప్పుడు ఈ యువతి వరకూ ఇలాంటి ఉదంతాలు మన దేశంలో వేలూ లక్షలు. నిజానికిది ఒక భయంకరమైన మానసిక సమస్య. అంతకుమించి భావజాల సమస్య. అవును! వ్యక్తులను తమతమ కులాల, మతాల పరిధిలో బంధించేందుకు సృష్టించిన భావజాలాలు అనివార్యంగా ఆయా కుల, మతస్తుల బుర్రకెక్కి వారిని బుద్ధిహీనులుగా మార్చుతున్నాయి.

# సాగు న్యాయ యాత్రలో భాగంగా రైతులతో ప్రత్యేక సమావేశం



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : సాగు న్యాయ యాత్రలో భాగంగా గురువారం మిర్యాలగూడ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో గల రైతు వేదికలో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు సునీల్ పాల్గొని మాట్లాడుతూ లిప్స్ సంస్థ ఆధ్వ ర్యంలో రైతులకు చట్టాలను చుట్టాలు చేయడం అనే నినాదంతో తీసుకెళ్తున్నామని, రైతులకు భూ సమస్యలు విత్తనం మరియు సాగునీటి సమస్యలు పంట రుణాలు భీమ మార్కెట్ సంబంధిత కీలక అంశాలపై చర్చించి చట్టపరమైన వివరాలు స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మండల తహసీల్దార్ సురేష్, మండల వ్యవ సాయ అధికారి సైదా నాయక్ ఇంచార్జ్ మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి వేములపల్లి కిషోర్ నాయక్ మండల వ్యవసాయ అధికారి అడవిదేవులపల్లి సరిత, వ్యవసాయ విస్తరణాధికారులు అఫ్రీన్ గోపి రమేష్ సైదులు ప్రియాంక లావణ్య నితిన్, మండలంలోని రైతులు ముదిరెడ్డి నర్సిరెడ్డి కిసాన్ జిల్లా అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి పట్టణ అధ్యక్షులు జోహార్ బిక్షమాచారి వెంకన్న సేవియా శ్రీనివాస్ మధు పాండు రామ్ రెడ్డి వెంకటేష్ గౌడ్ జిల్లా అధ్యక్షులు వేములపల్లి, దామరచర్ల, మిర్యాలగూడ ఆదర్శ రైతులందరూ పాల్గొన్నారు.

# ఈత చెట్ల ప్లాంటేషన్ ద్వారా గౌడన్నలకు చేయూత



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఈత చెట్ల ప్లాంటేషన్ ద్వారా గౌడ్ అన్నలు అభివృద్ధి చెందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని చేయూతనిచ్చి, ఆర్థికంగా ఎదగడానికి ప్రతి గౌడ కుటుంబం అభివృద్ధి చెందాలని అనేక రకాలుగా రుణా సదుపాయాలు చేస్తుందని జిల్లా ఎక్సైజ్ అధికారి కృష్ణమూర్తి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో గురువారం ఈత చెట్ల ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జిల్లా ఎక్సైజ్ అధికారి విష్ణుమూర్తి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గ్రామానికి 500 మొక్కల చొప్పున 15 వేల మొక్కలను నాటించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ దీపిక, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ విజయసారథి, ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ, ఏపీఓ ఎర్ర నారాయణ, ఈసీ సింగమలై యశోద, పంచాయతీ కార్యదర్శి మనీ ప్రసాద్, పిఏ జ్యోతి, వెంకటేష్, హిమాం, మహేష్, కానిస్టేబుల్స్ అల్వాల సత్యనారాయణ, బాలరాజు, నరసింహులు, వెంకటేష్, బాలకృష్ణ, లక్ష్మయ్య, కృష్ణ, రాజయ్య, సద్గురు, బాలయ్య పోచమ్మ, మల్లేష్, నారాయణ, రాములు, మంజుల పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో

# ఘనంగా కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు

వలిగొండ, మేజర్‌న్యూస్ : పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు కుంభం కీర్తి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి రోగులకు




పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్య క్షులు బత్తిని వరుణ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు పూసుకూరి లింగస్వామి, మైనారిటీ మండల అధ్యక్షులు సయ్యద్ బాబా, మండల ఉపాధ్యక్షులు మనోజ్, ఎన్ ఎస్ యుఐ మండల అధ్యక్షులు సాయి, ఆదిమూలం సోమేశ్, చిన్నపాక నరేందర్, మైసోళ్ళ వినోద్, నవీన్, రేగు మల్లికార్జున్, ఎక్కల దేవి శ్రీను, వినేష్, వెంకటేష్, వినయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్డు పై నిలిచిపోయిన

# మోరీల మరమత్తులను వెంటనే చేపట్టాలి

### సిపిఎం డిమాండ్



వలిగొండ, మేజర్‌న్యూస్ : పట్టణంలో పాత పోస్ట్ ఆఫీస్ వద్ద నిలిచిపోయిన ఆర్ అండ్ బి రోడ్డుపై గల మోరీ మరమ్మతులను వెంటనే చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహాలు డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పట్టణ శాఖ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డు పై పాత పోస్ట్ ఆఫీస్ వద్ద సగం తొవ్వి నిలిపివేసిన మోరి మరమత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నరసింహాలు మాట్లాడుతూ ఆర్ఎంబి అధికారుల నిర్లక్ష్యంతో నిలిచిపోయిన మోరీ పనులనువెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. వలిగొండ పట్టణంలో శివ సాయి ఫంక్షన్ హాల్ కి వెళ్లే మార్గంలో ఒకటి, పాత పోస్ట్ ఆఫీస్ వద్ద మరో మోరీలను తవ్వి నెలలు గడు స్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్ల పనులు పూర్తి కావడంలేదని దీంతో అనేకమంది ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారుల నిర్లక్ష్యం వీడి మోరీ పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. మండలంలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారంలో మండల స్థాయిలో ఉన్న అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు వెంటనే పట్టణంలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, ఆలకుంట్ల నరసింహ,ధ్యాన బోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవ కార్యక్రమం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మండలంలోని వివిధ గ్రామాలలో మండల ప్రత్యేక అధికారి జి.సురేష్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పొడిచేడు గ్రామపంచాయతీలో స్మశాన వాటిక దగ్గర మొక్కలు నాటే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతి గ్రామపంచాయతీలో 500 మొక్కల చొప్పున, జిల్లా వ్యాప్తంగా 2.5 లక్షలు ప్లాంటేషన్ చేసి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని తెలి పారు. అదేవిధంగా రైతులకు అన్ని రకాల పండ్ల తోటలు ఇస్తున్నట్లు కావలసిన వారు గ్రామపంచాయతీలో గాని మండల పరిషత్ కార్యాలయంలో గాని సంప్రదిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలాజీ, పిఏసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ పేలపూడి మధు, డైరెక్టర్ జిట్ట లక్ష్మయ్య, ఎంపీవో పైళ్ల జనార్దన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏపీవో కరుణాకర్, టిఎ జాఫర్, ఫీల్డ్ అసిస్టెంట్ వీరస్వామి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు వేదిక నందు సాగు న్యాయ యాత్ర

## రైతులకు రైతు చట్టాల గురించి రైతు హక్కుల గురించి అవగాహన సదస్సు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి రైతువేదిక నందు సాగు న్యాయ యాత్ర ప్రోగ్రాంలో భాగంగా ఎల్ఈఏఎఫ్ఎస్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు రైతు చట్టాల గురించి రైతుల హక్కుల గురుంచి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్, ధరణి కమిటీ సభ్యులు ఎం.సునీల్ న్యాయవాది భూమి, వ్యవసాయ చట్టాల నిపుణులు భూ భారతి రూప కర్త రైతుచట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బి.హరి వెంకట ప్రసాద్, ఓఎస్‌డి చైర్మన్ ఎం.కోదండ రెడ్డి రైతు సంక్షేమ కమిషన్, భూదాన్ బోర్డు మాజీ చైర్మన్, ప్రకృతి వ్యవసాయ నిపుణులు గున్న రాజేందర్ రెడ్డి అడ్వకేట్స్ జీవన్, అభిలాష్, మల్లేష్, ప్రవీణ్, మండల రెవెన్యూ అధికారి, చింతపల్లి తహిసిల్దార్ రమాకాంత్ శర్మ, మండల వ్యవసాయ అధికారి పి.శ్రావణ కుమారి, వ్యవసాయ విస్తరణ అధికారులు మౌనిక, మధు, నరసింహ, అనంత లక్ష్మి, శ్రీలత, ప్రియాంక, రైతుల పాల్గొన్నారు.

# ముమ్మరంగా సాగుతున్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాట్లు

## – గౌడ సంఘం మండల అధ్యక్షులు అయితగోని వెంకటేశం గౌడ

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని గౌడ సంఘం అధ్యక్షులు అయితగోని వెంకటేశం గౌడ అన్నారు. ఈ నెల 18న విగ్రహ ఆవిష్కరణ కార్యక్ర మం ఉండగా ఏర్పాట్లు దగ్గర ఉండి పర్యవేక్షణ చేస్తున్నారు అయితగోని వెంకటేశం గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గౌడ సంఘం నాయకులు ముందుకొచ్చి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి దాతలు సహకరిం చాలని ఆయన అన్నారు. గౌడ కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి పతంలో నడవాలన్నదే తమ అభిమతని ఆయన అన్నారు.



# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



తిరుమలగిరి మేజర్ న్యూస్ : మండల చేనేత కళాకారుల సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత సంఘం నాయకుడు, బిసి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగాన్ని కాపాడి వారి అభివృద్ధికి అవసరమైన పథకాలు రూపొందించి అమలు చేయాలని కోరారు. చేనేత సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. చేనేత వృత్తిపై ఆధారపడిన వారందరికి చేనేత సహకార సంఘంలో సభ్యత్వం ఇవ్వాలని కోరారు. చేనేత సహకార సంఘాలలో పేరుకుపోయిన బకాయిలు, క్యాష్ కట్ నిధులు వెంటనే జమ చేయాలని కోరారు. ఇండ్లు లేని నిరుపేద చేనేత కార్మికులకు పక్క భవనాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. గుంట మగ్గాల స్థానంలో స్టాండ్ మగ్గాలు అందజేయాలని కోరారు. మగ్గాలు ఏర్పాటు చేసుకోవడానికి వర్క్ షెడ్లు మంజూరు చేయాలని కోరారు. చేనేత కార్మికులు నేసిన ఉత్పత్తులతో పాటు మాస్టర్ వీవవర్స్ ద్వారా లభ్యమయ్యే చేనేత ఉత్పత్తులను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. చేనేత రుణమాఫీ కేవలం లక్ష రూపాయలకే పరిమితం చేయకుండా ఆంక్షలు లేకుండా అమలు చేయాలని కోరారు. పలువురు సంఘ నాయకులు చేనేత సమస్యలపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మద్దూరి శంకరయ్య, దుస్సా రాంమూర్తి, పొన్నం కృష్ణమూర్తి, వంగరి సోమయ్య, అమృతం ధనలక్ష్మి, పెండెం యాదమ్మ, వెంగలి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



**చౌటుప్పల్ :** చౌటుప్పల్ మున్సిపాలిటి చిన్నకొండూరు రోడు చౌరస్తా కొండ లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చౌటుప్పల్ క్లాత్, రెడీమేడ్ అసోసియేషన్ తరపున పూలమాలలు వేసి నివాళులర్పించారు. చేనేత కళాకారులకు జోహర్లు తెలిపారు. అధ్యక్షులు కర్నాటి శ్యాంప్రసాద్ మాట్లాడుతూ చేనేత వస్త్రం ధరించండి చేత కళాకారులకు ప్రోత్సహించండి జై జై చేనేత అని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుంకి గణేష్ కోశాధికారి మసరం యాదగిరి, రీసెంట్ చంద్రాజోహర్లు తెలిపారు. అధ్యక్షులరెడ్డి స్వామి, తడక నర్సింహ జిల్లా బిక్షం, కర్ణాటక పిల్లలమర్రి అశోక్ గోశిక కరుణాకర్, విడం కైలాసం, పున్న రామక్రిష్ణ, బాష్పాల జగదీశ్, గంజి రవి, గోశిక రవి లోక విష్ణు, రావుల ముత్యాలు వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

**తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో



గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, పిఎస్సి సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లెంకల గీతారెడ్డి, పీహెచ్సీ డాక్టర్ రుచిరా రెడ్డిలు మాట్లాడుతూ ఈనెల 11 నుండి అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎంపీఓ వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్, హెచ్.వి.దయామని ఎంపీహెచ్ఏలు జానీ పాషా, సునీల్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు నానో యూరియా వాడకం అలవాటు చేసుకోవాలి

చింతలపాలెం, మేజర్‌న్యూస్ : రైతులు నానో యూరియా వాడకం అలవాటు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోగోల శ్రీధర్‌రెడ్డి సూచించారు. గురువారం మండలంలోని దొండపాడు గ్రామంలో ఎరువుల దుకాణాలను ఆయన



పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 8వేల మెట్రిక్ టన్నుల యూరియా, 20వేల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. రైతులందరూ సమగ్ర ఎరువుల యజమాన్యం పాటిస్తూ పంటలు సాగు చేసుకోవాలన్నారు. ఎంఆర్‌పి ధరలకే ఎరువుల అమ్మాలని, ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు ఖచ్చితంగా రశీదు ఇవ్వాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, డీలర్స్ పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని దిర్శించర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి ప్రారంభించారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా పేద ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు నిర్వహించి నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ బంగారు జ్యోతి, హాస్పటల్ మేనేజ్‌మెంట్ బృందం వీరేంద్రచారి, చల్లా ప్రభాకర్‌రెడ్డి, కీత కనకయ్య, చిత్రం విశ్వనాథ్,గంధం శావయ్య, తుమ్మలూరి సైదిరెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం

## ప్రభుత్వ పథకాల పంపిణీలో బిఆర్ఎస్ సొంత డబ్బా ఎందుకు..?

### కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్‌రెడ్డి



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లాలో జరిగిన ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమంలో మాజీ మంత్రి సూర్యాపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి పాల్గొని గత బిఆర్ఎస్ ప్రభుత్వం సొంత డబ్బా కొట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో ఏ ఒక్కరికైనా రేషన్ కార్డు ఇచ్చారో చెప్పాలని బిఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సహకారంతో తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాలలో ఎస్సారెస్పీ కాలువలు తవ్వకాలు జరిగాయని కాలువల ద్వారా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గోదావరి జలాలు విడుదల చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జలయజ్ఞం ద్వారా ప్రాజెక్టు కట్టారని కాలువలు తవ్వారని తెలిపారు. కనీసం ఎస్సారెస్పీ కాలువలకు మట్టి కూడా తీయలేదని ఆరోపించారు. మీ హయాంలో రుద్రమదేవి చెరువును రిజర్వాయర్‌గా మారుస్తామని చెప్పి పట్టించుకోలేదని ఆరోపించారు. గత పది సంవత్సరాలు కుటుంబ పాలన ఆరాచక పాలన సాగిందని ఆరోపించారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఇసుక, భూ మాఫియాలు కొనసాగాయని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందుతున్నాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ కార్డులు లబ్ధిదారులందరికి సన్న బియ్యం ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ, కుల గణన చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రి, మంత్రులు, శాసన సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులను తిరగనివ్వరని హెచ్చరించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వాసవివనిత క్లబ్ 104 ఆధ్వర్యంలో ఫ్రెండ్ షిప్ డే వేడుకలు



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్: స్థానిక వాసవివనితా క్లబ్ డిస్ట్రిక్ వి 104 ఏ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో ఫ్రెండ్‌షిప్ వేడుకలను గురువారం యూనివర్సల్ బేకరీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఒకరికి ఒకరు అందరూ కలిసి స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలను తెలుపుకున్నారు. కార్యక్రమంలో గరిణె అరుణ కుమారి, కందిబండ వాసంతి, గరిణె జ్యోతి, చెరుకు కవిత, నర్మద, పొలిశెట్టి సంధ్య, కొత్త పద్మ, గరిణె రాధిక, కందిబండ రజని, గొల్ల సద్గుణ, చందా మాధవి, వీరమల్ల రాజ్యలక్ష్మీ, నోముల మాధవి, సుజాత, కృష్ణవేణి, వనజ, రంగనాయకమ్మ పాల్గొన్నారు.

# ప్రజా సేవలో మాజీ సర్పంచ్ జక్కల భాస్కర్

## బోరుబావి ఖరాబ్ అయి 3రోజులైనా పట్టించుకోని అధికారులు

## పంచాయతీ నిధులు లేవన్న గ్రామ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్

## సొంత నిధులతో బాగు చేయిస్తున్న జక్కల భాస్కర్

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం తెరాటిగూడెంలో ప్రజలకు నీటిని సరఫరా చేసే బోరు బావి కరాబై 3 రోజులు గడుస్తున్న అధికారులు పంచాయతీలో నిధులు లెవ్వన్న సాకుతో పట్టించుకున్న పాపాన పోలేదు. స్థానిక ప్రజలు గ్రామ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెల్లినా, పంచాయతీలో నిధుల కొరత ఉందని, దాతల్ని ఎవర్ని అడిగినా ముందుకు రావడం లేదని ఆమె తెలపడంతో విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ జక్కల భాస్కర్ స్పందించి సొంత నిధులతో బోరు బావిని బాగు చేయించి, లోపల పడిపోయిన పైపుల్ని బయటికి తీయించి ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించారు. ఇదే విషయమై జక్కల భాస్కర్‌ని సంప్రదించగా గ్రామ కార్యదర్శి స్థానిక నాయకులను ఎంతమంది అడిగినా స్పందించలేదన్న తన దృష్టికి వచ్చిందని, త్వరలో రాఖీ పండుగ ఉండడంతో, ఆడపడుచులు స్వగ్రామానికి వస్తుంటారని నీళ్లు లేక ఇబ్బందులు పడుతారని వెంటనే బోరు బావిని బాగు చేయించానని భాస్కర్ అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్న ఖర్చుకు భయపడకుండా మాజీ సర్పంచ్ భాస్కర్ స్పందిస్తారని గ్రామస్తులు పేర్కొనడం విశేషం.



# మిర్యాలగూడలో సాండ్ బజార్ ప్రారంభం

- అందుబాటు ధరలో కావలసినంత ఇసుక
- టన్ను ఇసుక 1250 రూపాయలు
- ఇసుక అక్రమ దందాని అరికట్టేందుకు సాండ్ బజార్ ఏర్పాటు చేసినట్లు
- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలోని చింతపల్లి ఎక్స్ రోడ్ వద్ద తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్‌ను మైనింగ్ శాఖ ఎండి, వైస్ చైర్మన్ భవేష్ మిశ్రా, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌తో కలిసి ప్రారంభించారు. చింతపల్లి ఎక్స్ రోడ్‌లోని నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిలో అందరికీ అందుబాటులో కావలసినంత ఇసుక లభ్యమయ్యేలా ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత మొట్ట మొదటి సారి మిర్యాలగూడలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక అక్రమ దందా అరికట్టడంతో పాటు సామాన్యులకు అందుబాటు ధరలో ఉంచేందుకు సాండ్ బజార్ ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. టన్నుకు 1250 రూపాయల చొప్పున కావలసినంత ఇసుక అందుబాటులో ఉంటుందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంకా తక్కువ ధరకే ఇసుక అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం ధ్యేయంగా తక్కువ ధరకు ఇసుక తో పాటు, స్థానిక సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యాలతో మాట్లాడి బస్తాకు 50 రూపాయల చొప్పున తగ్గింపు ధరలో అందించనున్నట్లు తెలిపారు. ఇటికలు కూడా మార్కెట్ రేట్ కంటే ఒక రూపాయి తక్కువకు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏడి జాకోబ్, తహసిల్దార్ సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్యారాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరి హరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువ జామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్చించారు. వేదమంత్రాలతో ఆల యంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైకర్యాలలో వచ్చిన ఆదాయం 14,24,320.

# స్వామివారిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు







యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి అనుగ్రహం ప్రజాలందరి పై ఉండాలని స్వామి వారిని ప్రార్ధించినట్టు తెలిపారు. బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఆయన లక్ష్మీ నరసింహ స్వామి అనుగ్రహం ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నానన్నారు. రాష్ట్ర అధ్యక్షుడుగా నియామకం అయిన తరువాత మొదటి సారి యాదాద్రి భువనగిరి జిల్లాకు వచ్చానన్నారు. ఇక్కడ అందరిని కలిసి సమస్యలు తెలుసుకంట అన్నారు. అనంతరం కొండ కింద 11వ జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేనేతలకు అన్ని విధాలుగా సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చేనేతలకు విషయంలో నిర్లక్ష్యం వస్తుందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొన్న ఆయన తెలంగాణలో చేనేతలకు ప్రధాని నరేంద్రమోడీ అనేక కార్యక్రమాలు చేపట్టారు అన్నారు. వరంగల్‌లో 9వేల కోట్లతో నేషనల్ హ్యాండ్లూమ్ పార్క్ నిర్మాణం జరుగుతుందన్నారు. దీంతో దాదాపు 2 లక్షల మందికి ఉద్యోగులు వస్తాయన్నారు. చేనేతలకు కావాల్సిన క్లస్టర్స్ నిర్మాణం తొందరగా పూర్తి చేసి చేనేతలను ఆదుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం యాదగిరిగుట్టలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, యాదాద్రి జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాదాల శ్రీనివాస్, దాసరి మల్లేశం, వట్టిపల్లి శ్రీనివాస్, బీజేపీ జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మాజీ చేనేత విభాగం కన్వీనర్ కర్నాట ధనుంజయ అలాగే ఎన్నం శివకుమార్ మచ్చ సుధాక రచ్చ శ్రీనివాస్ గంజి బసవలింగం, యాదగిరిగుట్ట బిజెపి ప్రెసిడెంట్ కరే ప్రవీణ్ కుమార్, చేనేత రాష్ట్ర జిల్లా మండల చేనేత కళాకారులు, మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటిన అధికారులు

మఠ్రిగూడ, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని ఉన్నత పాఠశాలలో ఫారెస్ట్ అధికారుల తోపాటు హెడ్మాస్టర్‌లు మొక్కలను నాటారు. ఏక్ పెడ్ మాకే నామ్ అని ప్రోగ్రాంలో భాగంగా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గురువారం మొక్కలను నాటారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ హెడ్మాస్టర్ కళా శ్రీనివాస్, ఫారెస్ట్ సెక్షణాధికారి అఖిలేష్ బీట్ ఆఫీసర్ ఉదయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చిండు... వెంటనే సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే బత్తుల



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పలుమార్లు సమస్యలను విన్నవించుకున్నప్పటికీ పట్టించుకునే నాధుడే లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రెడ్డి కాలనీలోని కోదండ రామాలయం దగ్గర ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు చేపించాలంటూ గత పాలకులకు తెలిపినప్పటికీ, అటువైపు వచ్చిన అధికారులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో స్థానిక మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి చొరవతో ఆలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డికి దగ్గరికి వెళ్లి సమస్యను తెలుపగా నేను కొత్త ట్రాన్స్ ఫార్మర్‌ను ఫీడ్ చేపిస్తాను అని మాట ఇచ్చాడు. అన్నట్టుగా గురువారం కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆలయ కమిటీకి ఇచ్చిన మాట ప్రకారం యుద్ధ ప్రాతిపదికన ఫిట్ చేపించారు. మాట ఇచ్చాడంటే ఎమ్మెల్యే ఆ పని అయ్యేంతవరకు వదిలిపెట్టడని, సమస్య ఏదైనా తనకు తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తాడని రుజువైంది. వార్డు ప్రజల సౌకర్యార్థం మన ఎమ్మెల్యే ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను వెంటనే తీరుస్తున్నటువంటి బత్తుల లక్ష్మారెడ్డి కి వార్డు ప్రజలు, ఆలయ కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఏఈ రవీందర్ రెడ్డి లైన్మెన్ చిరంజీవి కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల వెంకటరెడ్డి ఓరుగంటి శివ వాస శంకర్ ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదల నివారణ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : అగ్ని ప్రమాదాల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని ఇండియన్ ఆయిల్ సూర్యాపేట, ఖమ్మం జిల్లాల సేల్స్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని గుడిబండ శివారులోని అంజన్ ఇండియన్ గ్యాస్ గోడౌన్ వద్ద గురువారం అగ్నిప్రమాద నియంత్రణకు డెమో ఏర్పాటు చేశారు. ఇండియన్ ఆయిల్ టయప్ కంపెనీ బ్రాండ్స్ డాడీ రూపొందించిన ఆటో ఫెయిర్ ఎస్టింగ్ మిషన్ ప్రతి గృహంలో అమర్చుకోవాలని సూచించారు. విద్యుత్, గ్యాస్, ఇతర అగ్ని ప్రమాదాలను ఈ యంత్రం నియంత్రిస్తుందని పేర్కొన్నారు. యంత్రం యొక్క ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. అనంతరం డెమోలో పాల్గొని విజయవంతంగా ప్రయోగం చేశారు. నల్గొండ సేల్స్ ఆఫీసర్ సంపత్ కుమార్, కంపెనీ ప్రతినిధులు శైలేష్, దీపిక, అంజన్ గౌడ్, రాజశేఖర్, శ్యామ్ తదితరాలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు నూతన రేషన్‌కార్డుల పంపిణీ

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని వేపలసింగారం గ్రామంలో నూతన రేషన్‌కార్డులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చక్కర వీరారెడ్డి, మాజీ ఎంపిటిసి ముడెం గోపిరెడ్డిలు గురువారం లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్‌కార్డుదారులకు ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ పథకం లబ్ధిదారులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో బూసిపల్లి మల్లారెడ్డి, చక్కర రాంబాబురెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, బిల్ కలెక్టర్ మంగమ్మ, కామళ్ల ఆనంద్, గుజ్జుల పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.